అడవిదేవులపల్లిలో వరినాట్లు వేస్తున్న కూలీలు

ఊపందుకున్న వరినాట్లు

- మిషన్‌కాకతీయతో నిండుకుండల్లా చెరువులు
- సమృద్ధిగా భూగర్భ జలాలతో సంతోషంగా సాగు

అడవిదేవులపల్లి, డిసెంబర్ 9 : మండల కేంద్రంలో యాసంగి సీజన్‌లో వరినాట్లు జోరందుకున్నాయి. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకంతో చెరువులను బాగు చేయడంతో నీటినిల్వ సామర్థ్యం పెరిగింది. మండల కేంద్రంలోని భాస్కర్‌రావు చెరువు పూర్తి స్థాయిలో నిండడంతో దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని బోర్లు, బావుల్లో సైతం భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో రైతులు యాసంగిలో కూడా వరి సాగు చేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 1500 ఎకరాల్లో వరి సాగైంది. ముందుగా నారు పోసుకున్న రైతులు ప్రస్తుతం నాట్లు పెడుతున్నారు. మరి కొందరు రైతులు పొలాలను దమ్ము చేసే పనిలో బిజీగా ఉన్నారు. ఇప్పటికే నాట్లు పెట్టిన రైతులు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.

అగస్తేశ్వరుడికి అన్నాభిషేకం

దామరచర్ల, డిసెంబర్ 9 : మండలంలోని వాడపల్లి మీనాక్షీ అగస్తేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తికమాసం ఏకాదశి తిథిని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు చేపట్టారు. అనంతరం ఆలయ అర్చకులు నాగేంద్రశర్మ, సాంబశివశర్మ, తరుణ్ అన్నాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయాల్లో కార్తిక మాసం పూజలు

మేళ్లచెర్వు, డిసెంబర్ 9 : కార్తిక మాసం పురస్కరించుకొని మండలవ్యాప్తంగా ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని సంత సోమేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, హోమాలు, ఆకాశదీప ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు. శివాలయం, వేంకటేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాల్లో అభిషేకాలు, ఆకాశదీప పూజలు చేశారు. అర్చకులు కొంకపాక విష్ణువర్దన్‌శర్మ, ధనుంజయశర్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

- మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండలో మహిళలకు ఫ్రీ జర్నీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నల్లగొండ సిటీ, డిసెంబర్ 9: మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించింది. ఈ పథకాన్ని శనివారం నల్లగొండ డిపోలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. కార్యక్రమంలో నల్లగొండ డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డి, డీఎంఓ మాధవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మిర్యాలగూడ డిపోలో ..

మిర్యాలగూడటౌన్: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే పథకాన్ని మిర్యాలగూడ డిపోలో ఏడీఏ పోరెడ్డి నాగమణి, డీఎస్పీ వెంకటగిరి, ఆర్టీసీ డిపోమేనేజర్ పాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం పాల్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం మిర్యాలగూడ నుంచి నల్లగొండకు వెళ్లే పల్లెవెలుగు బస్సులో మహిళలకు జీరో టికెట్ అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, టుటౌన్ సీఐ నరసింహారావు, ఎస్ఐలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి డిపోలో

నార్కట్‌పల్లి : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని శనివారం నార్కట్‌పల్లి డిపోలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ప్రత్యేకంగా మహిళలతో కూడిన బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డిపో అధికారులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

హాలియా : స్థానిక బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కాకునూరి నారాయణగౌడ్, మల్గిరెడ్డి లింగారెడ్డి, వెంపటి శ్రీనివాస్, రావుల రాంబాబు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

అడవిదేవులపల్లి, డిసెంబర్ 9 : తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి చోరీకి పాల్పడిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మాడిశెట్టి వాసుదేవాయి కుటుంబసభ్యులతో కలిసి మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి వెళ్లారు. రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు నగలను ఎత్తెకెళ్లారు. శనివారం ఇంటికి వచ్చిన వాసుదేవాయి తన ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ హరిబాబు ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవ్‌కు వేములపల్లి కళాకారుడు

వల్లంపట్ల అబ్రహం

వేములపల్లి, డిసెంబర్ 9: ఈ నెల 16, 17 తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లిగూడెంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవ్‌కు మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన జానపద కళాకారుడు వల్లంపట్ల అబ్రహం పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయనకు శనివారం ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను చదువు వెలుగు జిల్లా డైరెక్టర్‌గా పని చేసిన సందర్భంలో ఊరూరా పాటలు పాడుతూ వయోజన విద్యపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. 30 గంటల పాటు నిరవధికంగా నిర్వహించే తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

పోటీల్లో భాగంగా యోగాసనాలు వేస్తున్న బాలికలు

బీసీ బాలికల గురుకులంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్9 : మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న దామరచర్ల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ కొండకింది నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 120 మంది యోగా క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అండర్ -19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఇందిర, యోగా శిక్షకులు సతీశ్, నర్సిరెడ్డి, యుగేంధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

గడ్డిపల్లి కేవీకేలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వీక్షణ

గరిడేపల్లి, డిసెంబర్ 9 : గిరిజనులు, ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించేందుకు చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో బాగంగా ఢిల్లీలో ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాన్ని మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో శాస్త్రవేత్తలు, విద్యార్థులు, రైతులు శనివారం ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా కేవీకే సీనియర్ సైంటిస్టు, హెడ్ డొంగరి నరేశ్ మాట్లాడుతూ నవంబర్ 15న ఆదివాసీ గౌరవ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ యాత్ర దేశ వ్యాప్తంగా 24 రాష్ట్రాల్లో 68జిల్లాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 8,500కు పైగా గ్రామ పంచాయతీల్లో పదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, ఎన్.సుగంధి, కార్యాలయ సిబ్బంది, గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గడ్డిపల్లి కేవీకేలో మాట్లాడుతున్న కేవీకే హెడ్ నరేశ్

ప్రకృతి వ్యవసాయంతో మేలు

సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి

నడిగూడెం, డిసెంబర్ 9 : ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపి అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై మండలంలోని చాకిరాల రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో రసాయన ఎరువులను వాడొద్దని కోరారు. అధిక రసాయన ఎరువులతో అనేక వ్యాధులు సంభవిస్తాయన్నారు. విత్తన శుద్ధి చేయాలంటే రసాయనాలకు బదులుగా బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తే వరి నారు ఆరోగ్యంగా దృఢంగా, బలంగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.